విరివిగా మొక్కలు నాటాలి

- హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ హనుమంతరావు

మనతెలంగాణ/ హైదరాబాద్ : హరితహారం స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ విరివిగా మొక్కలు నాటాలని హనుమంతరావు, కమిషనర్ (ఐఏఎస్), హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులు మొక్కల పెంపకం వాటి ఉపయోగాలను ప్రజలకు తెలియచెప్పాలని ఆయన సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం టిఎన్జీఓ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ యూనిట్‌లో హరితహారం కార్యక్రమం ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, రాజ్యసభ ఎంపి సంతోష్‌కుమార్‌లు ఇచ్చిన స్ఫూర్తితోనే తాము ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సరోజినీ దేవి, జాయింట్ డైరెక్టర్, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్, శ్రీ నివాసరావు, వ్యవస్థాపకులు, సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. వీరంతా పబ్లిక్ గార్డెన్ నుంచి అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ మోహన్ సింగ్ మృతి

- ఒయూ ఆర్ట్స్ కళాశాలకు ప్రిన్సిపల్‌గా, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్‌గా సేవలు

మన తెలంగాణ/ నాగర్‌కర్నూల్ ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రిన్సిపల్, స్టూడెంట్ అఫైర్స్ డీన్, హిందీ భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ప్రొఫెసర్ టి. మోహన్ సింగ్ (82) సోమవారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఆయన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు. మోహన్ సింగ్ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో పదేళ్ల పాటు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ గాను ఆయన సేవలు అందించారు. స్టూడెంట్స్ అఫైర్స్ డీన్‌గా కూడా ఆయన సేవలు అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ గ్రామానికి చెందిన మోహన్‌సింగ్ ఉపాధ్యాయుడిగా తన వృత్తిని ప్రారంభించిన అంచెలంచెలుగా ఎదుగుతూ కల్వకుర్తి జూనియర్ కళాశాలలో పదేళ్ల పాటు లెక్చరర్‌గా పనిచేశారు. పిజీలో గోల్డ్ మెడల్ సాధించారు. తదనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి రెండు దశాబ్దాలుగా ఉస్మానియా యునివర్సిటీలో హిందీ భాషాభివృద్ధికి తోడ్పడ్డారు. దీంతో పాటు పిహెచ్‌డి చేసే విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అప్పటి నేషనల్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావుకు హిందీ భాష సలహాదారుడిగా, అనువాదకుడిగా కూడా ఉన్నారు. హైదరాబాద్‌లోని తులసి భవన్‌కు డైరెక్టర్‌గా కూడా ఆయన వ్యవహరిస్తున్నారు. భక్తి సాహిత్య షోధ్ సంస్థకు డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. మోహన్‌సింగ్ మృతి పట్ల పలువురు ప్రముఖులు హైదరాబాద్ నాగోల్‌లోని ఆయన నివాసంలో నివాళులర్పించారు. యూనివర్సిటి వైస్ చాన్స్‌లర్ రవీందర్ ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమ చరిత్రతో పాటు ఎన్నో పుస్తకాలు రచించారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో ప్రజాభిప్రాయం సేకరణలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగగ్ జిల్లాలో సందర్శించిన శ్రీ కృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై హిందీలో లిఖితపూర్వకంగా రిపోర్టును అందించారు. ఎందరో పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అం దిస్తూ వారు ఉన్నత చదువులు చదవడానికి మోహన్ సింగ్ కృషి చేశారు. హిందీలో "తెలంగాణకి పుకార్" అనే పుస్తకాన్ని రచించ గా తెలంగాణ ఉద్యమకారులు, ముఖ్యమంత్రి కెసిఆర్ మోహన్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. మోహన్ సింగ్ సంకల్ప అనే హిందీ జాతీయ పత్రికకు ప్రధాన సంపాదకులుగా ఉన్నారు. మోహన్ మృతికి పలువురు సంతాపాన్ని తెలిపారు.

వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

మనతెలంగాణ/హైదరాబాద్ : వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల (టిసిటిజిఓఏ) నూతన రాష్ట్ర కార్యవర్గం సోమవారం ఎన్నికయ్యింది. దీనికి సంబంధించి సోమవారం ఎన్నికలు నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడిగా వి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా మురళీమోహన్, సంపత్‌కుమార్, జనరల్ సెక్రటరీగా ఎన్.దేవేందర్, ఆర్థ నైజింగ్ జనరల్ సెక్రటరీగా ఎస్.భాస్కర్, స్పోర్ట్స్ సెక్రటరీగా పి.రామలక్ష్మ య్య, ట్రెజరర్‌గా ఎస్.గిరిధర్, జాయింట్ సెక్రటరీలుగా (సిటీ) బి.రాజు, డి.శ్రీనివాస్ (జోన్ 5)లు ఎన్నికయ్యారు. వీరి పదవీకాలం మూడేళ్లపాటు కొనసాగునుంది. వీరి ఎన్నికపై ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వాణిజ్య పన్నుల శాఖ లక్ష్యాలను అధిగమించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉద్యోగులమంతా బాధ్యతలు నిర్వర్తిస్తామని, ప్రభుత్వానికి మరింత పేరు తీసుకురావడంతో పాటు వాణిజ్య పన్నుల శాఖను నెంబర్‌వన్‌గా నిలుపుతామన్నారు. దీంతోపాటు ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

రాహుల్‌కు షర్మిల జన్మదిన శుభాకాంక్షలు

- మరోసారి తెరపైకి కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టిపి విలీన అంశం

మన తెలంగాణ/ హైదరాబాద్ : కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టిపి విలీనమయ్యే అవకాశం ఉందన్న ప్రచారం మరోసారి జోరందుకుంది. తాజాగా షర్మిల సోమవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో నిజంగానే కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టిపి విలీనం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌టిపి నాయకురాలు కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ''దేశ ప్రజల కోసం అంకితమైన అతని అవిశ్రాంత ప్రయత్నాలలో' విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీజీ జన్మదిన శుభాకాంక్షలు'' తెలిపారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైస్సార్‌టిపిని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశం ఉందని పెరుగుతున్న ప్రచారం మధ్య పుట్టినరోజు శుభాకాంక్షలు మరింత ఆసక్తికరంగా మారాయి. అయితే వెఎస్సార్ పేరు మీద పార్టీ పెట్టింది... ఏ పార్టీలోనో విలీనం చేయడానికి కాదని షర్మిల స్పష్టం చేశారు.

టిఎస్‌హెచ్‌డిసి ఏర్పాటుతో పెరిగిన హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు

- 2022-23 నాటికి రూ.3520 లక్షల కోట్ల ఆదాయం
- వెల్లడించిన ఎస్ఇఒ నివేదిక

మనతెలంగాణ / హైదరాబాద్ :ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్ని విధాలుగా వెనకబడింది. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి ,కళలకు నాటికి పాలకులు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో అవి పూర్తిగా మరుగున పడిపోయే పరిస్థితికి వచ్చింది. ముఖ్యంగా హస్తకళలకు సంబంధించిన పరిశ్రమలు, దాని మీద ఆధారపడి జీవనాధారం సాగిస్తున్న వేలాది మంది హస్తకళకారులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడ్డారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం వారి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలంగాణ స్టేట్ హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (టిఎస్‌హెచ్‌డిసి) ఏర్పాటు కావడంతో ఇటు పరిశ్రమలతో వాటి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల్లో జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. హస్తకళల అమ్మకం ద్వారా 2022 (అక్టోబర్) నుంచి 2023 రూ. 3520 లక్షలు కోట్ల ఆదాయం వచ్చినట్లు ఎస్ఈవో (తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రం) నివేదిక తెలిపింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధిపై దృష్టి సారించిందని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని కళాకారులు అభివృద్ధిపై దృష్టి సారించడమే కాకుండా వారి ద్వారా కొన్ని ప్రత్యేకమైన ఉత్పత్తులకు తయారీకి అవకాశం ఇచ్చింది. అంతే కాకుండా సదరు పరిశ్రమలను అభివృద్ధి చేసి వాటితో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు, తెలంగాణలో అనేక మంది హస్తకళకారులు ఉన్నారు. వారు బొమ్మలు, ఫర్నిచర్, వెండి ఫిలిగ్రీ ,ఇత్తడి గాజులు మొదలైన వస్తువులను ఉత్పత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ఫర్నిచర్‌కు ప్రసిద్ధి చెందింది. ఇది 2009 సంవత్సరలోనే జియోగ్రాఫికల్ ఇండికేషన్ హక్కులను పొందింది. అదే విధంగా ఆదిలాబాద్‌లోని ఉషేగాన్ గ్రామం డోక్రా మెటల్ కళాకండాలకు ప్రసిద్ధి చెందింది. వీటిని లాస్ట్ వాక్స్‌ను పద్ధతిని ఉపయోగించి వీటిని తయారు చేస్తారు. జనగాం జిల్లాలోని పెంబర్తి గ్రామం పెంబర్తి మెటల్ క్రాఫ్టలను తయారు చేస్తుంది. హస్తకళాకారులు ఫెర్ఫ్యూమ్ సీసాలు (సెంట్ సీసాలు), కుండిలు, మెమొంటోలు వంటి వ్యక్తిత వస్తువులను తయారు చేస్తారు. పెద్ద కథనాలు, కథలను వర్ణించే చెరియాల్ పెయింటింగ్‌లు రూపొందించే కళకారులకు హైదరాబాద్ నిలయం. హస్తకళను,కళకారులను అభివృద్ధి పరిచే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్టేట్ హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్(టిఎస్‌హెచ్‌డిసీ) ఏర్పాటైంది. ఇది కళకారులకు సంక్షేమానికి సహాయన్ని అందించే లక్ష్యంగా ఇది రూపు దిద్దుకుంది. 2015లో గోల్కొండ్ ట్రేడ్ (ఉమ్మడి ఏపిలో లేపాక్షి) మార్కును కలిగిన ఈ సంస్థ తెలంగాణ రాష్ట్రహస్తకళల అభివృద్ధి, తెలంగాణ రాష్ట్ర హస్తకళలను ప్రచారం చేస్తోంది. దేశ వ్యాప్తంగా టిఎస్‌హెచ్‌డిసి 10 ఎంపోరియంలను కలిగి ఉన్నట్లు ఎస్ఈవో తన నివేదికలో పేర్కొంది.

22న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా అమరవీరుల స్మారకం ఆవిష్కరణ

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

మన తెలంగాణ/ హైదరాబాద్ : తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రారంభానికి సిద్ధమైందని, ఈ నెల 22న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి సోమవారం ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, అక్కడి నుంచే అమరజ్యోతికి సెల్యూట్ చేస్తారని, ప్రభుత్వం తరపున సిఎం సమక్షంలోనే పోలీస్ గన్ సెల్యూట్ ఉంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా నుంచి అమరుల స్మారకం వరకు 5వేల మంది కళాకారులతో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం సుమారు 800 డ్రోన్లతో అమరుల త్యాగాలు, తెలంగాణ ప్రగతి చాటి చెప్పే ప్రదర్శన ఉంటుందన్నారు. అమరుల స్మారకం ఆవిష్కరణ సందర్భంగా వారి త్యాగాలు స్మరిస్తూ సుమారు 10వేల మందితో దీపాలు వెలిగించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అమరుల త్యాగాలు గుర్తు చేసే ఒక్క నిర్మాణమైనా ఢిల్లీలో ఎందుకు లేదని, స్వాతంత్ర్య సమరయోధులను కాంగ్రెస్ విస్మరించిందంటూ మండిపడ్డారు. తెలంగాణ అమరవీరుల స్మారకం మనసుపెట్టి నిర్మించామని, అది కెసిఆర్ వల్లే సాధ్యమైందన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

NIT No. 21/EE/DIV.No-19/SLPZ/GHMC/2023-24 తేది: 19.06.2023

పనిపేరు: 4 నెం.ల సివిల్ పనులు, అంచనా మొత్తము రూ. లక్షలలో : 43.50, డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేది & సమయం: 20.06.2023న మ॥ 2.00 గం॥ల నుండి 23.06.2023న మ॥ 2.00 గం॥ల వరకు. అధికారి పేరు & చిరునామా: కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్-19, జిహెచ్ఎంసి, శ్రీ యు. రాజ్‌కుమార్, 9963550654. తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in ను దర్శించగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్-19, (SLPZ), GHMC

DIPR RO NO. 3385-PP/CL/ADVT/1/2023-24, Dt: 19.06.2023

Tirumala Bank తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
1వ అంతస్తు, తిరుమల ప్లైడ్. మెయిన్ రోడ్, మలక్‌పేట్, హైదరాబాద్-500036

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతు మరియు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, మలక్‌పేట, హైదరాబాద్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **తేది: 29.12.2022**తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు: **1) జలగం జంగయ్య, తండ్రి జలగం నారాయణ,** ఇ.నెం. 7-216, అంబేద్కర్‌నగర్, జిల్లెలగూడ, హైదరాబాద్-97. **2) జలగం శాంతమ్మ, భర్త జలగం నారాయణ,** ఇ.నెం. 7- 216, అంబేద్కర్‌నగర్, జిల్లెలగూడ, హైదరాబాద్-97 **మరియు హామీదారు, 3) జలగం బాబూరావు, తండ్రి జె. నారాయణ,** ఇ.నెం. 7-216, అంబేద్కర్‌నగర్, జిల్లెలగూడ, హైదరాబాద్-97 వారిని నోటీసులో తెలిపిన మొత్తము **రూ. 20,89,335.00 (రూపాయలు ఇరవై లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఐదు మాత్రమే)** (01.12.2022 నుంచి వడ్డీ మినహాయించి (ఎస్‌టిఎంఎల్ 589)) సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ రుణగ్రహీత మరియు హామీదారులు సందరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది: 14 జూన్, 2023**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కావున ఇందుమూలముగా ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే **తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, మలక్‌పేట, హైదరాబాద్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **రూ. 20,89,335.00 (రూపాయలు ఇరవై లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఐదు మాత్రమే)** మరియు పైన తెలిపిన విధముగా దానిపై వడ్డీ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

స్థిరాస్తి వివరణ:

హైదరాబాద్-97, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, జిల్లేలగూడ గ్రామం, అంబేద్కర్ నగర్ వద్ద గల ఆర్‌సిసి రూఫ్‌తో 1153.44 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి, 220 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణము, అసెస్‌మెంట్ నెం. 1196003366, నెం. 7-216 గల గృహము యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 20' రోడ్డు, **దక్షిణం:** కె. దానయ్య భూమి, **తూర్పు:** 18' రోడ్డు, **పడమర:** కె. దానయ్య యొక్క ఖాళీ స్థలం.

తేది: 14.06.2023 అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, మలక్‌పేట్, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ - సికింద్రాబాద్
సికింద్రాబాద్- అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 3వ అంతస్తు, ప్యాట్ని సర్కిల్, సికింద్రాబాద్- 500003.

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 నెం.3 ఆఫ్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్- సికింద్రాబాద్, సికింద్రాబాద్- అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయము, 3వ అంతస్తు, ప్యాట్ని సర్కిల్, సికింద్రాబాద్- 500003,** (హోమ్ బ్రాంచ్ : **సికింద్రాబాద్ బ్రాంచ్ (00916)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 11.04.2023**తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారము **రుణగ్రహీత : శ్రీ అరికట్ల సుధాకర్ తండ్రి శ్రీ సాంబయ్య అరికట్ల,** మెస్సర్స్ సహస్ర కన్‌స్ట్రక్షన్స్, ఫ్లాట్ నెం.116, గ్రౌండ్ ఫ్లోర్, వెంకన్న హిల్స్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 500054. **ఆస్తి చిరునామా** : ఇం.నెం. 8-252/4/16/సి/30, ప్లాట్ నెం.30 (ఎస్‌పి) & 31 (ఎన్‌పి), వెంకన్న హిల్స్, కుత్బుల్లాపూర్ గ్రామం & మండలం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా- 500054. **భాతా నెం. 40837528918-TL (HL)** వారిని నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తము **తేది : 11.04.2023 నాటికి రూ.41,47,740.00 (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఏడు వందల నలభై మాత్రమే)** 12.04.2023 నుండి తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టములోని యొక్క సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **15 జూన్, 2023**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్- సికింద్రాబాద్ - 500003, సికింద్రాబాద్- అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం, 3వ అంతస్తు, ప్యాట్ని సర్కిల్, సికింద్రాబాద్- 500003** వారికి చెందవల్సిన బకాయి మొత్తం **తేది : 15.06.2023 నాటికి రూ.42,19,364 (రూపాయలు నలభై రెండు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే)** మరియు దానిపై 16.06.2023 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, వ్యయాలు వగైరా చెల్లింపునకు లోబడియుండును.

సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనులో రుణగ్రహీతకు లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత దృష్టికి తేవడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ ఎ. సుధాకర్ తండ్రి శ్రీ ఎ. సాంబయ్య పేరుయుండి కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ అయిన రిజిస్టర్ సేల్ డీడ్ నెం.26927/2018, తేది : 14.12.2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామం మరియు మండలం, వెంకన్న హిల్స్ వద్ద గల బ్లాక్ నెం.8 క్రింద కవర్ చేయబడిన సర్వే నెం.79 & 80లో 100 చ.గ.లు మొత్తం విస్తీర్ణం లేదా 83.6 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, 50.00 చ.గ.ల విస్తీర్ణం గల నెం.30/భాగము (దక్షిణంవైపు ఫోర్షన్), 50.0 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.31/భాగము (ఉత్తరం వైపు భాగం)కలిగిన నివాస ప్లాట్ యావత్తు. మరియు **సరిహద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం.30 భాగము, **దక్షిణం :** ప్లాట్ నెం.3 భాగము, **తూర్పు:** ప్లాట్ నెం.26 & 25, **పడమర:** 20' వెడల్పు రోడ్డ.

ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది :15.06.2023, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSARB హైదరాబాద్ మెట్రో రీజియన్,
నెం.3-5-822/5, 1వ అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్,
హైదరాబాద్- 500029, తెలంగాణ రాష్ట్రం.

డిమాండ్ నోటీసు
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద నోటీసు)

మీ అభ్యర్థన మేరకు దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతలు/ హామీదారులు బ్యాంక్ పేర సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం పొందుట ద్వారా సమయానుసారంగా బ్యాంక్‌చే రుణ సౌకర్యములు మంజూరు చేయబడినవి. బ్యాంక్ పేర సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ హక్కు దస్తావేజులు దాఖలు చేయుట ద్వారా/ ఫర్నిచర్, స్టాకులు, పరికరములు వగైరా తనఖా పెట్టుట ద్వారా మీచే కుదువ పెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన ఆస్తుల వివరములు దిగువ వివరించబడినవి. బ్యాంకుకు రావల్సిన రుణబకాయి తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం **మీ భాతాను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి.** బ్యాంక్‌కు రావల్సిన బకాయి మొత్తం తిరిగి చెల్లించవల్సిందిగా కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు మరియు హామీదారులకు పంపబడిన **డిమాండ్ నోటీసు** పోస్టల్ శాఖ నుండి మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీతలు & హామీదారుల పేరు : మెస్సర్స్ ఎంఎల్ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, 6-3-456/17, 1వ అంతస్తు, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ- 500082. ఇ-మెయిల్ : mlninds2345@gmail.com/mln5@yahoo.com, **శ్రీ దాగిల్ల బాబు ప్రశాంత్ రావు (డైరెక్టర్)** ఫ్లాట్ నెం.65, ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, శ్రీ కృష్ణ నగర్ మెయిన్ రోడ్, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, హైదరాబాద్- 500045. **శ్రీ మదను బాలస్వామి (డైరెక్టర్),** 2-83, కమ్మగూడెం అలేర్ మండలం, బహదూర్‌పేట్, అలేర్, నల్గొండ, తెలంగాణ -508101, **హామీదారులు : 1) శ్రీ దాగిల్ల బాబు ప్రశాంత్ రావు,** ఫ్లాట్ నెం.65, ఉమెన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ, శ్రీ కృష్ణ నగర్ మెయిన్ రోడ్, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, హైదరాబాద్-500045. **2) శ్రీ మదను బాలస్వామి,** 2-83, కమ్మగూడెం బహదూర్ పేట్ గ్రామం, అలేర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508101, **3) శ్రీ మదను జోసెఫ్,** 2-83/1, కమ్మగూడెం బహదూర్‌పేట్ గ్రామం, అలేర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508101. **డిమాండ్ నోటీసు తేది: 13.06.2023.**

**రావలసిన బకాయి మొత